# బతుకమ్మ సంబురాలు ప్రారంభం


ఆళ్లపల్లి: మర్కోడులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సారపాక, అక్టోబర్ 14: పూల పండుగ బతుకమ్మ సంబురాలు శనివారం రాత్రి మండలంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజున ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. సారపాకలోని బసప్ప క్యాంప్, ప్రగతి విద్యాలయం సెకండ్ లైన్‌లో జరిగిన సంబురాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆళ్ళపలి,అక్టోబర్ 14: బతుకమ్మ సంబురాల మొదటి రోజున ఆళ్ళపల్లిలో సందడి నెలకొంది. శనివారం రాత్రి ప్రధాన సెంటర్లలో మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు.

గుండాల, అక్టోబర్ 14: మండలంలో బతుకమ్మ వేడుకలు మొదలయ్యాయి.



గుండాల: బతుకమ్మ వేడుక


సారపాక: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గుండాల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మణుగూరు టౌన్: బతుకమ్మలతో మహిళలు, పిల్లలు

## రేగా గెలుపునకు సమష్టిగా శ్రమించాలి

సారపాక, అక్టోబర్ 14: పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపునకు పార్టీ శ్రేణులు సమష్టిగా శ్రమించాలని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు కోరారు. ఆయన శనివారం పార్టీ పట్టణ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేగా కాంతారావు కోట్ల రూపాయలు తీసుకొచ్చారని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కామిరెడ్డి శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, పొడియం నరేందర్, చల్లకోటి పూర్ణ, బానోత్ శ్రీను, లక్ష్మణ్, కోటమర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వితంతువులు, వృద్ధులకు వస్త్రాలు



వస్త్రాలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

అశ్వాపురం, అక్టోబర్ 14: అశ్వాపురంలోని వితంతువులు, వృద్ధ మహిళలకు శనివారం వస్త్రాలను జయశాలి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఆలిండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ సంయుక్తంగా పంపిణీ చేశాయి. ట్రస్ట్ నిర్వాహకుడు లక్ష్మీ మోహన్, కౌన్సిల్ బాధ్యులు విశాలాక్షి జోయల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


వాల్ పోస్టర్ అంటిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సారపాక, అక్టోబర్ 14: బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ నాయకులు శనివారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేశారు. వాల్ పోస్టర్లు అంటించారు. పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, నాయకులు తిరుపతి ఏసోబు, బాలి శ్రీహరి, అరుణ్‌ప్రసాద్, కనుకు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, దారం నాగిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి

**బీఆర్‌ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి**
**రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**ఖమ్మంలో బీఆర్‌ఎస్ బూత్ లెవల్ విస్తృత సమావేశం**

ఖమ్మం, అక్టోబర్ 14: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికీ ఎన్నికల లోపు కనీసం మూడుసార్లు వెళ్లాలని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని రోటరీనగర్ మమత ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన పార్టీ బూత్ లెవల్ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ఇంకా 45 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరూ ఇతరత్రా పనులు పక్కన పెట్టి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని సూచించారు. ప్రతి కార్పొరేటర్ తాము ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శులను కలుపుకోవాలన్నారు. ప్రతి బూత్‌ను సందర్శించి ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని సూచించారు. అలాగే రఘునాథపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు పర్యటించాలని ఆదేశించారు. నెలాఖరు నుంచి ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్, రఘునాథపాలెం మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించాలన్నారు. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికల్లో ఎవరు.. ఏ బాధ్యతలు చేపట్టాలో ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఖమ్మంలో బీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ పార్టీనే ప్రత్యర్థి అన్నారు. నవంబర్ 5వ తేదీ సాయంత్రం ఖమ్మం నగరంలో జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రచారం చివరలో మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్తకు గెలుస్తామనే విశ్వాసం ఉండాలే కానీ, అతివిశ్వాసం ఉండొద్దన్నారు. అతివిశ్వాసంతో నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రతి కార్యకర్త ఇక కథానాయకుడు కావాలన్నారు. ఓటరు జాబితాపై డివిజన్ అధ్యక్షులు, నాయకులపై అవగాహన ఉండాలన్నారు. సమావేశంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డీసీఎంఎస్ చైర్మన రాయల శేషగిరిరావు, రఘునాథపాలెం జడ్పీటీసీ ప్రియాంక, ఇతర ప్రజాప్రతినిధులు, కా ర్పొరేట్లు, బీఆర్‌ఎస్ నాయకులు వీరూనాయక్, గుత్తా రవి, అప్జల్, కర్నాటి కృష్ణ, కమర్తపు ము రళి, పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

### పువ్వాడను భారీ మెజార్టీతో గెలిపించాలి

తెలంగాణవ్యాప్తంగా అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గాల్లో ఖమ్మం నియోజకవర్గం ఒకటి. అంతటి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మరోసారి ఎన్నికల్లో గెలిపించాలి. ప్రతి కార్యకర్త మానసికంగా దృఢంగా ఉండాలి. ఎన్నికల సమయం ఆసన్నమైనందున ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయికి వెళ్లాలి. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బీఆర్‌ఎస్‌ను గెలిపించి సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించేందుకు కృషి చేయాలి. ఖమ్మం జిల్లాలో పార్టీ అధినేత కేసీఆర్ కొందరికి పదవులు ఇస్తే వారు ఇప్పుడు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ నుంచి బయటకు వెళ్లారు. ఇప్పుడు కేసీఆర్‌నే విమర్శిస్తున్నారు. వారి ఎత్తుగడలను నాయకులు తిప్పికొట్టాలి.

**- ఎమ్మెల్సీ తాతా మధు**

## ప్రభుత్వ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

మణుగూరు టౌన్, అక్టోబర్ 14: ప్రభుత్వ పథకాలే బీఆర్‌ఎస్‌ను మూడవసారీ గెలిపిస్తాయని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మణుగూరులోని సమితిసింగారం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు రేగా కాంతారావు సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని, హాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

చుంచుపల్లి, అక్టోబర్ 14: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులను పోలీసులు నిరంతరం గమనిస్తున్నారని పేర్కొన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో అభ్యంతరకర పోస్టులకు అడ్మిన్‌లే బాధ్యులవుతారని స్పష్టం చేశారు.

## ఎన్నికల నిబంధనలను అందరూ పాటించాలి

కరకగూడెం, అక్టోబర్ 14: ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్‌ఐ రాజారామ్ కోరారు. ఆయన శనివారం పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని గ్రామాల్లో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించిన నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు.